# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356

గురువారం 22-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 141 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


# నితిన్ నబీన్ నా బాస్..

## ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు



- **కొత్త బాస్:** భాజపా జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్ ఇప్పుడు తనకు 'బాస్ణ అని, తాను ఒక సాధారణ పార్టీ కార్యకర్తనని ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
- **ప్రజాస్వామ్య విలువలు:** భాజపాలో ఒక సామాన్య కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడిగా ఎదగగలరని, పార్టీలో నిర్ణయాలన్నీ ప్రజాస్వామ్యయుతంగానే జరుగుతాయని మోదీ పేర్కొన్నారు.
- **లక్ష్యం ఒక్కటే:** నాయకత్వం మారినా పార్టీ గమ్యం మారదని, దేశ సేవ మరియు ప్రజా సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

భాజపా జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతలు చేపట్టారు . ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నితిన్ నబీన్‌ను ప్రశంసించారు. ఇప్పుడు నబీన్ తనకు బాస్ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రధాని మోదీ సమక్షంలో కమల దళపతిగా నితిన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. నబీన్ తనకు బాస్ అని, తాను సాధారణ పార్టీ కార్యకర్త అని వ్యాఖ్యానించారు. 'భాజపాలో సాధారణ కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడు కాగలరు. భాజపాలో నిర్ణయాలు, ఎంపిక అన్నీ.. ప్రజాస్వామ్యయుతంగానే ఉంటాయి. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. గతంలో ఆడ్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించాం. అందరి కృషితోనే మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగింది. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది. భాజపా కార్యకర్తను అనిపించుకోవడమే నాకు గర్వకారణం. భాజపాలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారతాయి.. లక్ష్యం మారదు. నాయకత్వం మారినా.. మన గమ్యం మారదు. భాజపా చేతిలోనే దేశం సురక్షతంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి' అని మోదీ అన్నారు.

కమల దళపతిగా నితిన్ నబీన్

45 ఏళ్ల నితిన్ నబీన్ కమల దళపతిగా నిన్న ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. పార్టీ చరిత్రలోనే చిన్న వయసులో జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఘనతను ఆయన సాధించారు. ఉమ్మడి బిహార్ నుంచి పార్టీ అధ్యక్ష స్థాయికి చేరిన తొలినేతగా నబీన్ నిలిచారు.

## ఒక్కో పోస్టింగ్‌కు రూ.కోటి లంచం: బదిలీల్లో రూ.366కోట్ల కుంభకోణం




కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లయ్ విభాగంలో రూ.366 కోట్ల మేర అవినీతి చోటుచేసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

2లో

## వివేకా హత్య కేసు.. తదుపరి దర్యాప్తు అవసరముందా? లేదా?: సీబీఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



2లో

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. ?9 లక్షల కోట్లు ఆవిరి



2లో

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి.

## గత ప్రభుత్వ రీసర్వే అంతా తప్పుల తడకలే: మంత్రి అనగాని



2లో

అమరావతి: కూటమి ప్రభుత్వ హయంలో పూర్తి కచ్చితత్వంతో రీసర్వే 2.0 చేపడుతున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

## సంక్రాంతి రద్దీ.. ఏపీఎస్‌ఆర్టీసీ సరికొత్త రికార్డు



2లో

అమరావతి: ఆదాయార్జనలో ఏపీఎస్ ఆర్టీసీ సరికొత్త రికార్డు నెలకొల్పింది. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో జనవరి 19న ఒక్కరోజే సంస్థకు రూ.27.68 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## ఇజ్రాయిలీ స్టార్టప్‌లతో తెలంగాణలో పైలట్ ప్రోగ్రామ్స్

దావోస్: దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. ఇజ్రాయెల్ ఇన్నొవేషన్ అథరిటీ ఛైర్మన్ అలోన్ స్టోపెల్‌తో భేటీ అయ్యారు. ఏఐ, హెల్త్‌టెక్, అగ్రి-టెక్, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్ రంగాల్లో తెలంగాణకు ఇజ్రాయెల్ మద్దతు ఇవ్వనున్నట్లు తెలంగాణ సీఎంవో వెల్లడించింది. ఈ భాగస్వామ్యం ద్వారా ఇజ్రాయిలీ స్టార్టప్‌లతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పైలట్ ప్రోగ్రామ్స్ నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇజ్రాయిలీ ప్రతినిధుల భేటీలో సీఎంతోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



## సిట్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు సిట్ విచారణకు హాజరయ్యారు. కొద్దిసేపటి క్రితం జూబ్లీహిల్స్ పీఎస్‌కు ఆయన చేరుకున్నారు. హరీశ్‌రావు వెంట న్యాయవాదులను పీఎస్ లోపలికి పోలీసులు అనుమతించలేదు. పోలీస్‌స్టేషన్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని హరీశ్‌రావుకు సోమవారం సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆయన జిల్లా పర్యటనలో ఉండటంతో సిట్ సిబ్బంది నోటీసులను కోకాపేటలోని ఆయన ఇంట్లో ఇచ్చి వెళ్లారు.

పేజి 2లో

# సిట్ విచారణ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

### ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణపై కేటీఆర్ స్పందించారు.



2లో

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

### మదర్ ఆఫ్ ఆల్ డీల్స్: ఈయూ చీఫ్



భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఆ డీల్ దాదాపు ఖరారయ్యే దశలో ఉంది. దీనిని ఉద్దేశించి యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"ఈ ఒప్పందం దిశగా ఇంకా చేయాల్సిన పని ఉంది. మనం చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా పయనిస్తున్నాం. కొందరు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా పిలుస్తారు. దీనివల్ల కోట్లాదిమంది ప్రజలకు వస్తువులు, సేవలు ఎగుమతి-దిగుమతి చేసుకొనే సౌలభ్యం కలుగుతుంది. ఇది ప్రపంచ జీడీపీలో 25శాతానికి సమానం" అని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఉర్సులా వెల్లడించారు.వచ్చే వారం ఆమె భారత్‌లో పర్యటించే అవకాశాలు ఉన్నాయి.

2లో

# పదో తరగతి విద్యార్థులకు ఇప్పటినుండే ఒక సైంటిస్ట్ గా ఎదగాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం.ఆశిష్ సాంగ్వాన్ ..

మేకార్తి దినపత్రిక



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రోత్సాహం తో జిల్లాలోని పదవ తరగతి చదువుతున్న 50 మంది బాలికలను అక్టోబర్ నెలలో పరీక్ష నిర్వహించి ఎంపిక చేసి నెల్లూరు జిల్ల శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ పర్యటన కొరకు ఈనెల 28 తేదీన పంపించబడుతుంది వీరితోపాటు 30 మంది ఉపాధ్యాయులను విద్యార్థులతో పాటు పర్యటనకు పంపించబడుతుంది. ఇట్టి పర్యటనకు అవకాశం కల్పించిన డైరెక్టర్ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ కి జిల్లా విద్యాశాఖ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులకు కావలసిన రవాణా భోజన వసతులు ఉచితంగా కల్పించబడుతున్నాయి. ఈ నెల 29వ తేదీన ఐ.ఎస్.ఆర్.ఓ. సంస్థలోని లాంచింగ్ పాడు ఇతర విభాగాలను సందర్శించి తిరిగి 30వ తేదీన కామారెడ్డికి చేరుకోవడం జరుగుతుంది.ఈ పర్యటనకు శ్రియం సిద్ధిరాంరెడ్డి జిల్లా సైన్స్ అధికారి బాధ్యత వహిస్తారు.దీనికి సహకరించిన కలెక్టర్ కి కృతజ్ఞతాభివందనములు.

# అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్..



మేకార్తి దినపత్రిక

మంగళవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాశీగ్వావన్ ఆధ్వర్యంలో అగ్రిఈరోజు జిల్లా పాలనాధికారి ఆశిష్ శాంగవాన్ ఆధ్వర్యంలో అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెకటర్ రెవెన్యూ విక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిత సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. వ్యవసాయ అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉండాలని కొరారు. చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెకటర్ రెవెన్యూ విక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ మహిత సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయ అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులందరూ రైతులకు అందుబాటులో ఉండాలని కొరారు.

# అరైవ్..అలైవ్ కార్యక్రమానికి హెల్మెట్ల అందజేత..

-రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి..హెల్మెట్ ను ధరించండి.. విలువైన ప్రాణాలను కాపాడుకోండి

-ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి సహకారంతో

-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ సమన్వయకర్త డాక్టర్ బాలు

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ రోజు పోలీసు శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్..అలైవ్ కార్యక్రమానికి కావలసిన హెల్మెట్లను ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి సహకారంతో కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర మరియు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరహరి,ట్రాఫిక్ ఎసచవతీతీచ మహేష్ కి అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ. కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో భాగంగా రక్తదానం చేసిన రక్తదాతలకు ఇప్పటివరకు 2500 ల హెల్మెట్లను దాతల సహకారంతో అందజేయడం జరిగిందని,రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి హెల్మెట్ ను ధరించండి మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి అనే నినాదంతో అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని రక్తదానంతో పాటుగా విలువైన ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు రానున్న రోజుల్లో తల సేమియా బాధిత చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించడమే కాకుండా మరిన్ని హెల్మెట్లను రాష్ట్రవ్యాప్తంగా అందజేస్తామని తెలియజేశారు. రక్తదాన శిబిరాల నిర్వహించడమే కాకుండా హెల్మెట్లను అందజేస్తున్న కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ అహ్మద్,ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్,గంప ప్రసాద్,పర్ష వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.

# వివేకా హత్య కేసు.. తదుపరి దర్యాప్తు అవసరముందా? లేదా?: సీబీఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో తదుపరి దర్యాప్తు అవసరముందా?లేదా?అని సీబీఐని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దర్యాప్తు అవసరముంటే ఎవరెవరిని విచారించాలో స్పష్టం చేయాలని ఆదేశించింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏయే అంశాలపై తదుపరి విచారణ అవసరమో స్పష్టంగా చెప్పాలని.. ఎవరిని కస్టడీలోకి తీసుకుని విచారించాలని అనుకుంటున్నారో చెబితే దాన్ని పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను వచ్చేనెల 5కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు.. ?9 లక్షల కోట్లు ఆవిరి

మొదటి పేజీ తరువాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, విదేశీ మదుపర్ల అమ్మకాలు మన సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 1200 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 25,200 దిగువకు చేరింది. తర్వాత కాస్త కోలుకున్నాయి. ఈ క్రమంలోనే సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. మదుపర్ల సంపద దాదాపు ఒక్కరోజులోనే రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.9.46 లక్షల కోట్లు క్షణించి రూ.455.7 లక్షల కోట్లకు చేరింది.సెన్సెక్స్ ఉదయం 83,207.38 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,246.18) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,010.58 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1065.71 పాయింట్ల నష్టంతో 82,180.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 353 పాయింట్ల నష్టంతో 25,232.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.97గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా మిగిలిన స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. ఎటెర్నల్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఇండిగో, ట్రెంట్ ప్రధానంగా నష్టపోయాయి.

కారణాలు ఇవీ..

ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలపై తీవ్ర ప్రభావం చూపాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.1 శాతం మేర పతనమైంది. విప్రో 3 శాతం, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ షేర్లు 7 శాతం మేర క్షణించాయి. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా ఆయా కంపెనీలు బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. దీంతో ఐటీ కంపెనీల లాభాలపై ఆందోళన వ్యక్తమవుతున్న వేళ ఐటీ స్టాక్స్ భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

గ్రీన్‌లాండ్ విషయంలో తనకు సహకరించకుంటే టారిఫ్‌లు విధిస్తానని యూరోపియన్ యూనియన్ దేశాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో మళ్లీ టారిఫ్ వార్ భయాలు మార్కెట్లలో మొదలయ్యాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. విదేశీ మదుపర్ల వరుస అమ్మకాలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఎఫ్‌ఐఐలు సోమవారం కూడా రూ.3263 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు.


# సిట్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

దాదాపు రెండేళ్లుగా జరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు అనేక మలుపులు తిరుగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నాయకులు, వ్యాపారులు మొదలు జడ్జీల ఫోన్లనూ ట్యాప్ చేశారని, వాటికి సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేశారన్న ఆరోపణలపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లో 2024 మార్చిలో కేసు నమోదైంది. అనంతరం జరిగిన పరిణామాల్లో ట్యాపింగ్ వ్యవహారంలో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్‌రావు విదేశాలకు పారిపోవడంతో దర్యాప్తునకు ఆటంకం ఏర్పడింది. మిగతా నిందితులను అరెస్టు చేసినప్పటికీ ప్రభాకర్‌రావు అందుబాటులో లేకపోవడంతో చాలాకాలంపాటు దర్యాపు నిలిచిపోయింది. గత జూన్‌లో ప్రభాకర్‌రావు హైదరాబాద్ రావడంతో దర్యాప్తు ఊపందుకుంది.

# యూఏఈ ఆర్థిక మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ

దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు వెళ్లిన ఏపీ సీఎం




చంద్రబాబు.. యూఏఈ ఆర్థిక మంత్రి అల్ మార్రీతో భేటీ అయ్యారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు, ఏపీ-యూఏఈ మధ్య ఆర్థిక భాగస్వామ్య బలోపేతంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈతో కలిసి పనిచేసేందుకు అంగీకారం కుదిరింది. యూఏఈకి చెందిన 40 సంస్థలు ఏపీలో ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామని అల్ మార్రీ పేర్కొన్నారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమల్లో పెట్టుబడుల అవకాశాలపై చర్చ జరిగింది. పునరుత్పాదక శక్తి, పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు.

## 12వేల మంది పోలీసులు.. 72 గంటలు: గ్యాంగ్‌స్టర్లపై 'ఆపరేషన్ ప్రహార్'

గ్యాంగ్‌స్టర్లు, సంస్థాగత నేరముఠాలపై పంజాబ్ (ాబఅయిుఎ ాశీశ్రీఅఎవ) ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ ప్రహార్' (ాజూవతీఫఅశీఅ ాతీఖష్ఘతీ) పేరుతో 72 గంటల పాటు దాదాపు 12 వేలమంది సిబ్బందితో విస్తృత స్థాయి ఆపరేషన్ ప్రారంభించినట్లు పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ వెల్లడించారు. దాదాపు 1,200 మంది అనుమానితులను లక్ష్యంగా చేసుకుని, 2 వేల ప్రదేశాలలో దాడులు నిర్వహిస్తున్నామని డీజీపీ వెల్లడించారు. తమ నిఘా వర్గాలు అందించిన సమాచారంతో ఈ సిండికేట్ల నెట్‌వర్క్‌లపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పంజాబ్‌ను పూర్తిగా నేర రహితంగా మార్చాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్‌లో పెరుగుతోన్న గ్యాంగ్‌స్టర్ సంస్కృతిపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవస్థీకృత నేరాలను నిర్మూలించాలని.. ప్రజా భద్రతకు ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు 'ఆపరేషన్ ప్రహార్'ను చేపట్టారు.

# క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పండి..

మొదటి పేజీ తరువాయి

దావోస్: దావోస్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు పలు కీలక భేటీల్లో పాల్గొంటున్నారు. ఐబీఎం ఛైర్మన్, సీఈవో అర్వింద్ కృష్ణ.. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటుపై ఏబీఎం సీఈవోతో చర్చించారు. క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పాలని చంద్రబాబు ఆయనను కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలకు ఐబీఎం సీఈవో సానుకూలంగా స్పందించారు. కృత్రిమ మేధ(ఏఐ)లో భారత్‌లోని 50 లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వాలని ఐబీఎం నిర్ణయించింది. ఏపీలో 10 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎం చంద్రబాబుతో గూగుల్ క్లౌడ్ సీఈవో థమస్ కురియన్ భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణంపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. జాప్యం లేకుండా డేటా సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం కోరారు.

# భారత్‌తో వాణిజ్య ఒప్పందం..

మొదటి పేజీ తరువాయి

గ్రీన్‌లాండ్ విషయంలో తమ పెద్దన్న అమెరికాతో ఐరోపా దేశాలకు విభేదాలు తలెత్తాయి. నాటో మిత్ర దేశాలని కూడా చూడకుండా ట్రంప్ సుంకాలు విధించారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని 7 దేశాలు ఫ్రాన్స్, జర్మనీ, స్వీడన్, నార్వే, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, బ్రిటన్ (ఈయూ సభ్యదేశం కాదు) పై ట్రంప్ 10 శాతం అదనపు సుంకాలను ప్రకటించారు. ఇవి ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. అప్పటికీ దిగిరాకపోతే జూన్ నుంచి ఆ సుంకాలను 25శాతానికి పెంచుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఉర్సులా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# గత ప్రభుత్వ రీసర్వే అంతా తప్పుల తడకలే: మంత్రి అనగాని

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే మూడు దశల్లో 2,097 గ్రామాల్లో రీసర్వే పూర్తయ్యిందని.. నాలుగో దశలో 1,613 గ్రామాల్లో కొనసాగుతున్నట్లు వెల్లడించారు. రైతుల సంపూర్ణ భాగస్వామ్యంతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే కాలాన్ని 90 రోజుల నుంచి 143 రోజులకు పెంచామని చెప్పారు. గత ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వే అంతా తప్పుల తడకలే అని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి గత ప్రభుత్వ రీసర్వేపై 7.5 లక్షల ఫిర్యాదులు అందాయని తెలిపారు. గత ప్రభుత్వం పాస్ పుస్తకాలపై ముద్రించిన క్యూఆర్ కోడ్‌లో రియల్ టైమ్ డేటా కనపడడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వ క్యూఆర్ కోడ్‌లో రియల్ టైమ్ డేటాతో పాటు నావిగేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# ఒక్కో పోస్టింగ్‌కు రూ.కోటి లంచం: బదిలీల్లో రూ.366కోట్ల కుంభకోణం

మొదటి పేజీ తరువాయి

దీనికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా మరికొన్ని వివరాలు వెల్లడించింది. ఈ విభాగంలో సిబ్బంది బదిలీల సందర్భంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది. ఒక్కో పోస్ట్‌కు రూ.7లక్షల నుంచి రూ.కోటి వరకు లంచాలు తీసుకున్నారంటూ తమిళనాడు ప్రభుత్వానికి లేఖ రాసింది.

340 మంది అధికారుల బదిలీలు-పోస్టింగ్‌కు సంబంధించిన వ్యవహారంలో పెద్ద ఎత్తున నగదు చేతులు మారినట్లు పేర్కొంది . ఈ లంచం డబ్బును రియల్ ఎస్టేట్, విదేశాల్లో ఆస్తుల కొనుగోలు, గోల్డ్ బులియన్‌లో పెట్టుబడుల కోసం ఉపయోగించినట్లు లేఖలో ప్రస్తావించింది. 2025 ఏప్రిల్‌లో బ్యాంకు మోసం కేసులో దర్యాప్తు సందర్భంగా ఈ అవకతవకలు బయటకువచ్చాయని వెల్లడించింది. ఈ క్రమంలో తమిళనాడు మంత్రి కె ఎన్ నెహ్రూ, ఆయనతో సంబంధం ఉన్న కొందరి పేర్లు వెలుగులోకి వచ్చాయి. లంచాలు తీసుకునే సమయంలో జరిగిన వాట్సప్ చాట్స్, కొన్ని పత్రాలు, ఫొటోలను స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా రాసిన లేఖలో పేర్కొంది. మంత్రి, ఇతరులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈడీ చెన్నై జోనల్ ఆఫీస్ నుంచి చీఫ్ సెక్రటరీ, డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ (ఐవాూజ)కు లేఖలు వెళ్లాయి. గతంలోనూ ఈ అవినీతి వ్యవహారంలో మంత్రి పేరును ప్రస్తావిస్తూ తమిళనాడు ప్రభుత్వానికి ఈడీ లేఖలు రాసింది. అయితే తనపై వచ్చిన ఆరోపణలను మంత్రి తోసిపుచ్చారు. ఈ ఆరోపణలను తాను చట్టబద్ధంగా ఎదుర్కొంటానని వెల్లడించారు.

## మూడేళ్ల క్రితమే శిక్ష పూర్తి..విడుదల చేయకపోవడంతో పాక్‌లో భారతీయుడి మృతి

మూడేళ్ల క్రితమే శిక్ష పూర్తయినా పాకిస్థాన్ జైల్లోనే మగ్గిపోయి ఓ భారతీయ మత్స్యకారుడు మృతి చెందాడు. గుజరాత్‌కు చెందిన ఓ జాలరి 2022లో చేపల వేటకు వెళ్లి.. అనుకోకుండా పాక్ జలాల్లోకి ప్రవేశించాడు. దీంతో అక్కడి అధికారులు కరాచీలోని మలీర్ జైల్లో బంధించారు. అతడి జాతీయత ధ్రువీకరణ పూర్తికావడంతోపాటు అదే ఏడాది శిక్ష కూడా ముగిసింది. అయినప్పటికీ.. విడుదల చేయలేదు.

# సిట్ విచారణ కాదు.. పిచ్చి విచారణ: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణపై కేటీఆర్ స్పందించారు. ఇది సిట్ విచారణ కాదని.. పిచ్చి విచారణ అని వ్యాఖ్యానించారు. సిట్ విచారణకు మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరైన నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. న్యాయం కోసం హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకైనా వెళతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. హామీలు నెరవేర్చలేక నిలదీసిన వారిపై కేసులు నమోదు చేస్తోందని విమర్శించారు. సింగరేణి టెండర్ల కుంభకోణంలో అసలు సూత్రధారి సీఎం బావమరిది సృజన్‌రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ చీరాల పంపిణీ. ధర్మాజీపేట్.

– మేకార్తి దినపత్రిక జనవరి 21 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

**అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం -కర్ణంపల్లి రమేష్ పర్శ గౌడ్.**

08 వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేట వార్డులో ఈ సందర్భంగా రమేష్ పర్శ గౌడ్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు.మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు..పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200



యూనిట్లకు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు...స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, దుబ్బాక మున్సిపాలిటీ లో... నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో .మహిళలు, ప్రజలు,దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# మార్కండేయ జయంతి ఉత్సవాలు.

మెకార్తి దినపత్రిక 21 అక్కర్పేట్ భూంపల్లి రిపోర్టట్ బాస బాలకిషన్



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం మున్సిపాలిటీ పద్మశాలి సంఘం ధర్మాజీపేట మార్కండేయ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు పద్మశాలి సంఘం మార్కండేయ దేవాలయంలో ఘనంగా అభిషేక కార్యక్రమాలు మరియు మార్కండేయ జయంతి సందర్భంగా పూజా కార్యక్రమాలు అభిషేకము మరియు మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగము పద్మశాల సంఘం అధ్యక్షులు శ్రీ బండ శ్రీనివాస్ మరియు కర్యదర్శి న్యాలపల్లి నరసింహులు గారు మరియు వెంకటయ్య కన్నచందనం మరియు పెంటయ్య పరమేశ్వర్ గారు బాలరాజు కృష్ణ హరి నాగేష్ నాగరాజు పద్మశాలి కుల బాంధవుల మహిళలు అందరి సహకారంతో ఇట్టి కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో ధర్మాజీపేట ఘనంగా భాగంగా ఘనంగా నిర్వహించబడ్డాయి

# ఉపాధి హామీ పనిని ప్రారంభించిన సర్పంచ్ అనూష స్వామి గౌడ్.

మేకార్తి దినపత్రిక జనవరి 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనిలో భాగంగా రసులాబాద్ గ్రామంలో " ఉపాధి పని "( కరువు పని )ప్రారంభించడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి జాబ్ కార్డు ఉన్నవారందరూ ఉపాధి పనికి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఉప సర్పంచ్ ఎర్రోళ్ల సుదర్శన్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి వార్డ్ మెంబర్ చింతల పరుశురాములు బహదూర్ కారోబార్ రాజు జనగాం శ్రీకాంత్ కాజాబీ మహిళలు ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దేవి శిశుమందిర్ హైస్కూల్ లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు

మేకార్తీ దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి



వసంత పంచమి సందర్భంగా స్థానిక దేవి శిశు మందిర్ స్కూల్ లో 50% శాతం ఫిజు మాత్రమే తీసుకోని ఏడాది పాటు విద్యా చెప్పించడం జరుగుతుంది అని స్కూల్ కరస్పాండెంట్ మిద్దెల యాదగిరి గారు అన్నారు వసంత పంచమ సందర్భంగా డి.ఎస్.ఎమ్ హైస్కూల్ హనుమానగర్ సిద్దిపేటలో 2026 - 27 విద్యా సంవత్సరానికి గాను ఏ తరగతిలో జయిన్ అయిన వారికి మొత్తం ఫీజులో సగం మాత్రమే తీసుకొని పిల్లలకు అమాల్యమైన విద్యను అందించబడును. కావున తల్లిదండ్రులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోగలరు. గత 34 సంత్సరాలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నెన్నో ఆఫర్లు పొందినారు పొందుతూనే ఉన్నారు. అని అన్నారు తేది 15-02 2026లోపు జయిన్ అయినవారికి అడ్మిషన్ ఫీజు లేదు ఫీజులో 50% రాయితీ ఇవ్వబడును. అని పాఠశాల యాజమాన్యం వ్యవస్థాపకులు ఎన్నో అవార్డుల గ్రహీత అయినటు వంటి శ్రీ మిద్దెల యాదగిరి గారు తెలియచేశారు.ఈ అవకాశం అందరు వినియోగించు కోవాలి అన్నారు

# వార్డు సభ్యుని ఆద్వర్యం లో బోరు స్టార్టర్ ఏర్పాటు ..

మేకార్తీ దినపత్రిక జనవరి 21 మెదక్ జిల్లా నిజాంపేట్ మండల రిపోర్టర్ రాము .



మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం గ్రామ పంచాయతీ పరిధిలో 10వార్డు సభ్యుడు. పంపరి నగేష్ పిట్ చేయడం జరిగింది. నీళ్ళు వృథా పోకుండా అవసరం ఉన్నప్పుడే ఉపయోగించుకోవాలి .అని కాలని వాసులకు తెలిపారు...

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాను అని అన్నారు...

# శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు.

మేకార్తి దినపత్రిక జనవరి 21 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా అక్బర్ పేట.భూంపల్లి మండల్ భూంపల్లి గ్రామ పద్మశాలి భవనంలో శ్రీ మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి భక్తి శ్రద్ధలతో దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో . అధ్యక్షులు. తాళ్ళ రాజు ఉపదుక్షులు. వంగరి వెంకటేశం ప్రధాన కార్యదర్శి తాళ్ళ. నవీన్ కోశాధికారి. తాళ్ళ కర్ణ కార్.ఈ. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

# అందె గ్రామ పంచాయతీ లో మొట్ట మొదటి గ్రామసభ.


మేకార్తి దినపత్రిక జనవరి 21 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా మీరుదొడ్డి మండలం అందె గ్రామపంచాయతీలో తొలి సమావేశం సర్పంచ్ కడారి యాదగిరి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొట్టమొదటి సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి గత సంవత్సరం నుండి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చేసిన పనుల వివరాలను నివేదిక రూపంలో చదివి వినిపించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై తీర్మానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత ఒ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పరిపాలన అధికారి గ్రామ వ్యవసాయ అధికారి అంగన్వాడీ సిబ్బంది ఏఎన్?ఎం, ఆశా వర్కర్లు వెలుగు సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా.అందరూ కలిసి ముందుకు సాగాలని గ్రామ సర్పంచ్ కడారి యాదగిరి అన్నారు.

# హైదరాబాద్‌లో ప్రతి ఏటా WEF ఫాలో - అప్ సదస్సు: సీఎం రేవంత్ రెడ్డి

మేకార్తి దినపత్రిక జనవరి 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో-అప్ సదస్సు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు.దావోస్‌లో జరిగిన 'జాయిన్ ది రైజ్' కార్యక్రమంలో ఈ ప్రతిపాదనను సీఎం ముందుంచగా, గ్లోబల్ బిజినెస్ లీడర్లు,పాలసీ నిర్ణేతలు మద్దతు ప్రకటించారు. పెట్టుబడుల ఒప్పందాలు,వ్యాపార నిర్ణయాలకు ఏడాది కాలం చాలా ఎక్కువగా మారిందని,అందుకే జులై లేదా ఆగస్టులో హైదరాబాద్‌లో ఫాలో-అప్ ఫోరం నిర్వహించడం ద్వారా నిర్ణయాలను వేగవంతం చేయవచ్చని సీఎం సూచించారు. ఇటీవల హైదరాబాద్?లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5.75 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాష్ట్రం ఆకర్షించిందని తెలిపారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం

**- గ్రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక జనవరి 21 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న జిల్లా గంభీరావుపేట గ్రామ సేవా కమిటీ అధ్యక్షులు సిరపురం రవి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి లను గ్రామ సేవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు సన్మాన కార్యక్రమంలో అధ్యక్షులు సిరిపురం రవి ప్రధాన కార్యదర్శి శ్రీగాథ గణేష్ ప్రచార కార్యదర్శి ఇబాదుల్లా ఖాన్ కోశాధికారి రాగిశెట్టి నారాయణ కోటలింగం జెల్లభూదయ్య మహమ్మద్ యూసుఫ్ టేకుమల్ల బాలయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రమోషన్ పొందిన పోలీసులు.




మేకార్తి దినపత్రిక జనవరి 21 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

హెడ్ కానిస్టేబుల్ నుండి ప్రమోషన్ పొందిన 1) మిస్బా ఉద్దీన్ మరియు 2) స్వాతి రెడ్డి లను అభినందించిన పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ .,ఐపీఎస్ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ రామ కృష్ణ ఉన్నారు.

# సుధాకర్ రెడ్డి పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

మేకార్తి దినపత్రిక జనవరి 21 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి.




ప్రమాదంలో గాయపడిన సిద్ధి సుధాకర్ రెడ్డిని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తొగుట మండలానికి చెందిన సిద్ధి సుధాకర్ రెడ్డి కి ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన యాక్సిడెంట్ విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు,ఈరోజు హైదరాబాద్?లోని యశోద హాస్పిటల్?ను సందర్శించి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి గారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. తదనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యం కల్పించారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మేకార్తి దినపత్రిక జనవరి 21 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు టాక్టర్లు పట్టివేత బుధవారము ఉదయము పెట్రోలింగ్ చేస్తున్న పోలీసువారికి మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గంభీరావుపేటకు చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు మరియు లక్ష్మీపూర్ తండకు చెందిన ఒక టాక్టర్ పట్టుకొని సిజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి అనిల్ కుమార్ తెలిపారు

# విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు.



మేకార్తి దినపత్రిక జనవరి 21 మెదక్ జిల్లా. నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము.

ఈరోజు నందిగామ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్ ఆధ్వర్యంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు..గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన మరియు బాల కార్మికుల నిర్మూలన చిన్న పిల్లల మీద జరుగుతున్న అఘాహిత్యలు గ్రామంలో నిర్మూలనే ముఖ్య లక్షంగా 20 మంది తో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఐ సి డి యస్ సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్ ఉపసర్పంచ్ ఎడ్ల అంజిరెడ్డి కార్యదర్శి యాదాలక్ష్మి వార్డు సభ్యులు గెల్లు రాజు, గెల్లు మౌనికరాజశేఖర్, దాసరి సుజాత ఏలీయా,సిద్దిపేట మమత శ్రీశైలం,బొజ్జ సురేష్ బంజే భాస్కర్, అంబటి మౌనిక మహేష్, లద్ద స్వామి పంచాయతీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు....

# అంగన్వాడీల ద్వారా పిల్లలకు చదువుతో పాటు పౌష్టికాహారం..

- సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్ .



మేకార్తి దినపత్రిక జనవరి 21
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామం రెండవ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ రాధ నిర్వహించిన అన్న ప్రాసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 0 -6 సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు తప్పకుండా అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలని కోరారు. అంగన్వాడీలో పిల్లలకు ఆటపాటలతో కూడిన చదువుతోపాటు, పౌష్టికాహారం, పిల్లలకు ఇమ్యూనైజేషన్ కార్యక్రమం ద్వారా సరైన సమయంలో టీకాలు వేయించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం ద్వారా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తుంది అన్నారు. అన్నప్రాసన కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు నిండిన పాపకి బాలామృతంతో తయారు చేయబడిన ఆహారాన్ని సర్పంచ్ తినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసన్నమని, నరసింహ చారి, హై స్కూల్ ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు మల్లమారి జ్యోతి సంజీవ్, గద్దె రాజు, కుమ్మరి ఎల్లం, తుమ్మ నాగయ్య, వడ్ల సుజాత, ఘనమైన లక్ష్మణ్ గౌడ్, భూపాల్ రెడ్డి, ఏఎనచవతీతీచం శ్యామల, ఆశ కవిత, ఆయా అంజమ్మ గర్భవతులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 05 మందికి 50,500/- రూపాయల జరిమానా

- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 01 ఒకరికి 5,000 రూపాయల జరిమానా
- మొత్తం జరిమానా డబ్బులు 55,500/-
- మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

మేకార్తి దినపత్రిక జనవరి 21
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 05 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి 50,500/- రూపాయల జరిమాన విధించారు.డ్రైవింగ్ లైసెన్లేని 01 ఒకరికి ఐదు వేల జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడ్డ వారికి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# 339 ఇందిరమ్మ ఇళ్ల లాటరీ ద్వారా కేటాయింపు.

మేకార్తి దినపత్రిక జనవరి 21



సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ జిల్లా కేంద్రంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ పరిధిలో గల డబుల్ బెడ్ రూం (ఇందిరమ్మ ఇళ్ల) 339 మంది లబ్ధిదారులకు లాటరి ద్వారా అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమీక్షం లో కేటాయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపిరామ్ ,జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, హౌసింగ్ పీడీ మాతృ నాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,వీ=ా, హౌసింగ్ ఐజు మరియు ఇతర అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

మేకార్తి దినపత్రిక

జోగిపేట శ్రీరామ్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆందోల్ - జోగిపేట పట్టణ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట--ఆందోల్ ప్రాంతానికి చెందిన 327 మహిళా సంఘాలు, సుమారు 3,400 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు స్వంత భవనాలు, సమావేశాల కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు జోగిపేట, ఆందోల్ ప్రాంతాల్లో మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి రూ.4 కోట్లను మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.మహిళలకు ఉపాధి



అవకాశాలు కల్పించడంలో మహిళా సంఘాల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాలకు దారి చూపించిన మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళా స్వయం సహాయక సంఘాల ఉద్యమానికి బీజం వేశారని గుర్తు చేశారు. ఆయన హయాంలో మండల సమాఖ్యలకు రూ.50 లక్షల నిధులు, పావలా వడ్డీ రుణాల పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. రుణాలు సమయానికి చెల్లించే సంస్కృతిని ఆయననే తీసుకొచ్చారని అన్నారు.అనంతరం 2013లో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి వడ్డీ లేని రుణాల పథకాన్ని



కొనసాగించగా, 2023లో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రారంభించిందని మంత్రి వివరించారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాలపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని, దాదాపు రూ.40 వేల కోట్ల రుణాలకు సంబంధించి రూ.74.26 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశారు. అందోలు, ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటైతే స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలనే ఉద్దేశంతో ఆందోల్?లో ఐదు ఎకరాల భూమిని ప్లాట్లుగా విభజించి పంపిణీ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు. అలాగే మహిళలకు నాణ్యతతో కూడిన చీరల పంపిణీ, సన్నబియ్యం సరఫరా, ఆర్టీసీ బస్సుల సౌకర్యాల మెరుగుదల వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పాండు, పిడి మెప్మా ఎస్ బి రామాచారి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, అగ్రికల్చరల్ ఏ డి ఏ రమాదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఫారుకు డిఎలచవతీతీచఫ్ ప్రెసిడెంట్ ఆసియా సుల్తానా మున్సిపల్ కమిషనర్ రవీందర్, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు ఎసచవతీతీచస్సి గ్రూప్ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 300 సంవత్సరాల క్రితమే పెబ్బేరు పట్టణానికి గుర్తింపు ఉంది

- శ్రీ చౌడేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి
- ఆలయ అభివృద్ధికి 5 లక్షల రూపాయల విరాళం

మేకార్తి దినపత్రిక

వనపర్తి నియోజకవర్గం లోని పెబ్బేరుకు గొప్ప చరిత్ర ఉందని, 300 సంవత్సరాల క్రితమే దేశవ్యాప్త గుర్తింపు పొందిన మండలం పెబ్బేరని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.చౌడేశ్వరి మాత ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే పెబ్బేరు పట్టణంలోని చౌడేశ్వరి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే



5 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు

బండలాగుడు పోటీల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

వేణుగోపాల స్వామి రథోత్సవం సందర్భంగా పెబ్బేరు పట్టణం చెలిమిల్లలో నిర్వహించిన అంతర్రాష్ట్ర వృషభరాజ బండలాగుడి పోటీల కార్యక్రమానికి మంగళవారం వనపర్తి శాసనసభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఉదయం మొదటి పోటీని ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో వృషభరాజ బండలాగుడు పోటీలు ఎంతో ఉత్సాహంగా కొనసాగుతాయని ప్రత్యేక శ్రద్ధతో వృషభ రాజుల పోషణ చేస్తున్న వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.పోటీలలో గెలుపు ఓటములు సహజమని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకుండా ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి, రాములు యాదవ్,శ్రీరంగాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి నాగరాజు,జయపాల్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి,వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఆలయ ఫౌండేషన్ సేవలు

- పేదల ప్రాణాలను కాపాడుతున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్

మేకార్తి దినపత్రిక

సమాజంలో సేవ అనే పదానికి నిజమైన అర్థాన్ని చూపిస్తూ, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న సంస్థలలో ఆలయ ఫౌండేషన్ ముందంజలో కొనసాగుతోంది. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ప్రాణాధారంగా మారుతూ మానవత్వాన్ని నిలబెడుతోంది.కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, వల్బాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు దొమ్మటి అంకూస్ గౌడ్ (82) అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో అత్యవసరంగా ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అవసరమైంది. కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్న తరుణంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ను సంప్రదించారు.సమాచారం అందగానే గుణసాగర్ వెంటనే స్పందించి, ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు, సమాజ సేవకు ప్రతిరూపమైన పరికిపండ్ల నరహరి ఐఏఎస్ సహకారంతో బాధితుడికి అవసరమైన ఆక్సిజన్ కాన్సెంట్రేటర్?ను అందజేశారు. ఈ సాయంతో అంకూస్ గౌడ్?కు సకాలంలో చికిత్స అందడంతో కుటుంబంలో ఆశలు చిగురించాయి.ఈ సేవా కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్



కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, నేత దొమ్మటి రాజమల్లు గౌడ్ పాల్గొని మానవత్వాన్ని చాటేలా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రభుత్వ హోదాలో ఉన్నప్పటికీ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఎల్లప్పుడూ పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆలోచిస్తూ సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో ఆలయ ఫౌండేషన్ చేపడుతున్న సేవలు అనేక కుటుంబాలకు జీవనాధారంగా మారుతున్నాయి.ఈ ఘటన మరోసారి నిరూపించింది సేవకు హోదా అడ్డంకి కాదూ మనసే ప్రధానమని.పేదల ప్రాణాలను కాపాడే ఈ తరహా సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, అనేక మంది అవసరార్థులకు ఆలయ ఫౌండేషన్ ఆశాకిరణంగా నిలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# సమ్మక్క--సారలమ్మ జాతరకు ప్రతిష్టాత్మక ఏర్పాట్లు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కృషి అభినందనీయం

- సుతారి లక్ష్మన్ బాబు, మంథేన వెంకటేష్

మేకార్తి దినపత్రిక

సమ్మక్క--సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ప్రత్యేక కృషి చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ తెలిపారు.గోదావరిఖని గంగానగర్?లో ఈ నెల 28, 29, 30, 31 తేదీలలో జరగనున్న సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను





ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. జాతర ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తూ, కుటుంబ సభ్యులతో కలిసి అక్కడే బస చేసి అధికార యంత్రాంగానికి అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నారని తెలిపారు.రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహాజాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో, దర్శనార్థులు సంతోషంగా వనదేవతలు సమ్మక్క--సారలమ్మలకు మొక్కులు చెల్లించి, అదే ఆనందంతో తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేయాలని రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజల అభీష్టాలకు అనుగుణంగా పనిచేస్తోందని పేర్కొంటూ, రామగుండం నియోజకవర్గానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్?కు నియోజకవర్గ ప్రజల తరఫున అభినందనలు తెలిపారు. జాతరను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం - 102 మంది లబ్ధిదారులకు 34.26 లక్షల చెక్కుల రూపాయల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**- పేదలకు కార్పొరేట్ వైద్య సేవల లక్ష్యంతో సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



మేకార్తి దినపత్రిక
ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన సిఫార్సు లేఖల ద్వారా సీఎం సహాయనిధికి పంపించిన మెడికల్ బిల్లుల ఆధారంగా 102 మంది లబ్ధిదారులకు అక్షరాలా ?34,26,529 రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థాన బోర్డు డైరెక్టర్ తంబళ్లపల్లి రమాదేవి భారతీయ జనతా పార్టీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి తొర్లికొండ సీతారామయ్య కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేరుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా గుర్తించి వారికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఈ సహకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు హర్షధ్వానాల మధ్య కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యత అనే విషయం మరోసారి ఈ కార్యక్రమం ద్వారా రుజువైంది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు మండల/పట్టణ పార్టీ తెదేపా అధ్యక్షులు గ్రామ/వార్డు తెదేపా అధ్యక్షులు వార్డు కౌన్సిలర్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు వివిధ హోదాల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కూటమిన్ నేతలు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాబినెట్ తో ములుగు జిల్లా కు ప్రయోజనం శూన్యం

**- గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన సురేందర్**



మేకార్తి దినపత్రిక
సీఎం ముఖ్యమంత్రి నిర్వహించిన మేడారం కాబినెట్ మీటింగ్ కు ములుగు జిల్లా కు ప్రయోజనం శూన్యం అని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన సురేందర్ ఆరోపించారు . ప్రభుత్వ ధనం వృధా చేస్తున్నారు అని రైతులకు రెండో పంట నష్టపరిహారం గురించి కాబినెట్ లో ఎందుకు నిర్ణయం తీసుకోలేదు జవాబు చెప్పాలి అని డిమాండ్ చేశారు. మేడారం ప్రాంతం ప్రత్యేక మండలం, హాస్పిటల్, కాలేజీ, బ్యాంకు ఏర్పాటు, మేడారం ఊరట్టం గ్రామపంచాయతీ లలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు, పోడు భూములకు పట్టాలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలి అని డిమాండ్ చేశారు గిరి వికాస్ ద్వారా రైతులకు బోర్లు, ట్రైకర్ రుణాలు ఎప్పుడు మంజూరు చేస్తారో చెప్పాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మేడారం ప్రాంతం వారిని చిన్నచూపు చూస్తున్నారు అని లోకల్ వారికి కాంట్రాక్టు పనులు, పదవులు ఇవ్వడం లేదు అని, ములుగు జిల్లా కు సమ్మక్క సరళమ్మ పేరు పెట్టాలి అని ఇంకా 300 కోట్ల రూపాయలు మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు.

# వంతడుపుల-కాలువ గట్టు దారిలో గుంతలు పూడ్చాలి

**- బూజునూరు సర్పంచ్‌కు రైతుల వినతి**

మేకార్తి దినపత్రిక
బూజునూరు గ్రామ పరిధిలోని వంతడుపుల రోడ్ బ్రిడ్జి నుంచి కాలువ గట్టు దారి వరకు ఇరువైపుల ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చి, రైతులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని రైతులు గ్రామ సర్పంచ్ చర్లపల్లి శ్రీనివాస్?ను కోరారు.



ఈ మేరకు రైతుల తరపున సరిగొమ్ముల మనోహర్, జ్యోతి మనోహర్, సోమిడి చేరాలు, సరిగొమ్ముల హరి ప్రసాద్, సరిగొమ్ముల శ్రీనివాస్, సరిగొమ్ముల కిషన్, లక్ష్మణ్, కల్లెపల్లి నవీన్, ఇల్లందుల సదానందం, అంజి, దామోదర్, సరిగొమ్ముల లత, రజిత, రాములు కలిసి సర్పంచ్?కు వినతి పత్రం అందజేశారు.
ఈ మార్గంలో గుంతలు ఏర్పడటంతో వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టి రాకపోకలు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని సర్పంచ్ చర్లపల్లి శ్రీనివాస్ రైతులకు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# పుల్కల్ '108'ను తనిఖీ చేసిన ప్రోగ్రామ్ మేనేజర్

మేకార్తి దినపత్రిక



పుల్కల్ మండల కేంద్రంలోని 108ను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ బోయిని సంపత్ మంగళవారం తనిఖీ చేశారు. వాహనంలోని మందుల నిల్వలు, వైద్య పరికరాల పనితీరు, రికార్డులను పరిశీలించారు. అత్యవసర సమయాల్లో బాధితుల నుంచి ఫోన్ రాగానే సిబ్బంది స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని, వాహనాన్ని ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

# పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం

మేకార్తి దినపత్రిక



కొత్తగూడెం : తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పులిగంటి వెంకటేశ్వర్లు సంఘ సభ్యులు కలిసి పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత ని జిల్లా పరిషత్ కార్యాలయం నందు కలిసి 4వ తరగతి ఉద్యోగుల సమస్యలను అర్హత గల వారికి వెంటనే ప్రమోషన్స్ ఇప్పించాలని, యూనిఫామ్స్ ఇప్పించాలని, గతంలో ఇచ్చేటువంటి స్టిచ్చింగ్ చార్జెస్ ఇప్పుడు సరిపోవడంలేదని వాటిని పెంచాలని సంఘం తరపున కోరడం జరిగింది దానికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు

# హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న బీఆరస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ .

మేకార్తి దినపత్రిక



పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో బీఆరచవతీతీచస్ నాయకులు, ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, ఉర్సు ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో సౌహార్దం, శాంతి మరియు ఐక్యతను పెంపొందించే సంప్రదాయ కార్యక్రమాలని పేర్కొన్నారు. ప్రజలందరి శ్రేయస్సు, సుఖసంతోషాలు మరియు అభివృద్ధి కోసం ఇలాంటి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లియాకత్ అలీ గారు, బషీర్ గారు, ఆదిత్య రెడ్డి గారు, మైనారిటీ సోదరులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో అక్రమ నిర్మాణాల అడ్డగా కూచికుంట చెరువు

మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లుపంచాయతీ పరిధిలో కూచికుంట రోజురోజుకు కనుమరుగైపోతుంది ఇదేమిటనే ప్రశ్నించే నాధుడే కరువయ్యాడు చూసి చూడనట్లు గ్రామపంచాయతీ అధికారులు మరియు జూలూరుపాడు మండల రెవిన్యూ అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారు రోడ్డుకు ఇరువైపులా కలేబరాలు చెత్తాచెదారం పడేయడం రోడ్డు దుర్గంధ వాసనతో వెదజల్లుతుంది మరియు ఆక్రమ నిర్మాణ కట్టడాలు ఎఫ్ టిఎల్ లోతట్టు ప్రాంతాలను పూడ్చి కబ్జాలకు అడ్డగా మారింది ఇకనైనా అధికారులు మేల్కొని కూచికుంట సర్వేనెంబర్. 626 ఎంత విస్తీర్ణం ఉంటుందో రెవిన్యూ అధికారులు సర్వేచేసి చుట్టూ కాంపౌండ్ నిర్మించాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు ఇట్టి భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనపరచుకోలేని ఎడల అతి త్వరలో జిల్లా కలెక్టర్ మరియు రెవిన్యూ డివిజన్ అధికారికి వినతి పత్రం ఇస్తామని గ్రామస్తులు ఆవేదనతోతెలియపరచుకుంటున్నారు ఇకనైనా అధికారులు మేల్కొని కాంపౌండ్ నిర్మించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు



# చౌడేశ్వరి దేవిని దర్శించుకున్న మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

మేకార్తి దినపత్రిక
పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో కొలువైన చౌడేశ్వరిదేవి అమ్మ వారిని మాజీ మంత్రి వనపర్తి అభివృద్ధి ప్రదాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పురాతన కాలం నుంచి గ్రామదేవత గా భక్తుల పాలిట కొంగు బంగారమైన ప్రతి ఏటా జరిగే జాతరకు వేలాది మందితో అంగరంగ వైభవంగా జరిగే జాతరగా చౌడేశ్వరిదేవి జాతర అని,చుట్టుపక్కల మండలాల వారే కాకుండా హైదరాబాద్ తదితర ప్రాంతాల వారు భారీగా తరలి వస్తారు. మూడు రోజుల పాటు జాతర మండల కేంద్రం పండగ వాతావరణం ఏర్పడింది అని అన్నారు.జాతర లో వివిధ స్టాల్ ను సందర్శించి, చిన్నారులను ఆడపడుచులను ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు.కార్యక్రమంలో వనం రాములు,దిలీప్ రెడ్డి,నాయకులు కర్రె స్వామి,పార్వతి, శ్యామలమన్యం,ఎల్లా రెడ్డి, ఎల్లయ్య,వేణు,శంకర్ నాయుడు, రాజశేఖర్,వడ్డె రమేష్,పబ్బ శేఖర్ గౌడ్,గోనెల సహదేవుడు,సాయి రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,యాదగిరి గౌడ్ భారతి,జ్యోతి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజా ప్రభుత్వం లో నూతన సర్పంచ్ అమృత్ అభివృద్ధి పనులకు పెద్దపీట

మేకార్తి దినపత్రిక



ఝరాసంగం మండలంలోని బొప్పన్ పల్లి గ్రామం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధిలో భాగంగా వీధిలైట్లు మరియు బోర్ మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన బోపన్ పల్లీ సర్పంచ్ గారు ఎంతో శ్రద్ధ చూపుతూ గ్రామం పట్ల పాడైపోయిన బోరు మోటర్లు కొత్త మోటర్లు తెచ్చి తెచ్చి వేయించడం జరిగింది. అభివృద్ధి లో ముందుకు సాగుతున్న బొప్పన్ పల్లీ సర్పంచ్ ఎల్లవేళల్లో ప్రజల మధ్యలో బాధలు తెలుసుకొని తక్షణమే దాని బాగు చేయడం జరిగింది కార్యక్రమం లో ఉపసర్పంచ్ గొల్ల రామయ్య మాజీ డిసిసి నెంబర్ సంజీవయ్య మ్యాతరి మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షకిల్ పార్టీ అధ్యక్షులు గొల్ల బాలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ ఎం నవీన్ వార్డ్ మెంబర్ ముస్తాపురం ప్రవీణ్ గ్రామస్తులు విట్టల్రెడ్డి షరీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ..

మేకార్తి దినపత్రిక
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని కందర్?పల్లి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ.. మహిళల ఆర్థిక-సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వో స్థానిక మండల నాయకులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌కు చెక్

**- దంతాలపల్లి లో అరైవ్ అండ్ అలైవ్' అవగాహన కార్యక్రమం**

మేకార్తి దినపత్రిక



రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో చేపట్టిన అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా దంతాలపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 5వ రోజు భాగంగా ఎస్?ఐ పిల్లల రాజు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. దంతాలపల్లి పీఎస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనలు అధికంగా నమోదవుతున్న ప్రాంతంగా గుర్తించబడిన వరంగల్, ఖమ్మం, సూర్యాపేట రాష్ట్ర రహదారిపై వద్ద ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాత్రిక మిత్రులు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఎక్కువని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని పోలీసులు సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను తమ వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని, సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పిల్లల రాజు, హెడ్ కానిస్టేబుల్ జానయ్య, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, రైటర్ యాకన్న, జన్ను బిక్షపతి,గణేష్, సంతోష్, సాయి కృష్ణ, శ్రీను, లోకేష్, యమునా, సుమతి, ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు.

# చల్లపల్లి గ్రామపంచాయతీ నూతన బిల్డింగ్ భూమి పూజ

మేకార్తి దినపత్రిక



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి కృషితో NRGS లో 20 లక్షలతో నిధులతో చల్లపల్లి గ్రామానికి నూతన గ్రామపంచాయతీకి ఈరోజు భూమి పూజ చేయడం జరిగింది నూతనంగా ఏర్పడిన చల్లపల్లి గ్రామపంచాయతీకి నూతన బిల్డింగ్ మంజూరు చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామపంచాయతీ నూతన భవనం మంజూరు కావడానికి కృషిచేసిన టేక్మాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ డిఈ ప్రభాకర్ గారు పంచాయత్ రాజ్ వెంకట్ సార్ టేక్మాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మరమేష్ గ్రామసర్పంచ్ సంగీత గోపాల్ కార్యదర్శి మదన్ లాల్ మెంబర్ మల్లారెడ్డి మోహన్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు యాదయ్య రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి మాజీ సర్పంచ్ పాపయ్య టేక్మాల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భక్తుల కిషోర్ సాగర్ శంకర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ వార్డు సభ్యులు శ్రీనివాస్ కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జహీరాబాద్ తాహసిల్దార్కు అదనపు బాధ్యతలు అప్పగింత.

మేకార్తి దినపత్రిక

జహీరాబాద్ మండల్ తహశీల్దార్ పీ.దశరత్ ను మున్సిపల్ కమిషనర్ పదవికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 19 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు కమిషనర్ కే.సత్య ప్రణవ్ శిక్షణా కార్యక్రమానికి హాజరవుతున్నందున తహసీల్దార్ కు కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. ఇదిలా ఉండగా గ్రూప్-1 నుంచి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టడంతోనే ఎన్నికలొచ్చాయి. ఎన్నికల నిర్వహణపై అవగాహన లేని కారణంగా కలెక్టర్ ఆదేశాలతో కొంతకాలంగా తహసీల్దార్ ఎన్నికల విధులను పర్యవేక్షిస్తున్న సదరు తహసీల్దార్ ప్రస్తుతం పూర్తి బాధ్యతలు చేపట్టారు.



# సాయిరెడ్డిపల్లి సర్పంచ్ వినయ్ కుమారీ శ్రీనివాసరావుతో వేప మొక్కను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

మేకార్తి దినపత్రిక

నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని పోచమ్మ తల్లి దేవాలయం ఆవరణంలో నూతన సర్పంచ్ బండారుపల్లి వినయ్ కుమారి శ్రీనివాసరావుతో కలిసి ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వేప మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వినయ్ కుమారీ శ్రీనివాస రావు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి సమ్మయ్య వృత్తిరీత్యా పశు వైద్యం.టెక్నికల్ గా దూడలను పుట్టించి జంతువులను పెంచడం. హ్యాబిట్ గా మొక్కలను నాటి చెట్లను పెంచడం ఇతని సేవ చెప్పుకోదగ్గ గొప్ప విషయమని సమ్మయ్యను అభినందించారు. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు.గతంలో గ్రామ ప్రముఖులు ప్రజలు కలిసి పోచమ్మ తల్లి దేవాలయం నిర్మించారు.నేను గ్రామ పెద్దలచే మర్రి మొక్కను నాటడం జరిగింది.ఇప్పుడు మర్రి చెట్టు అయింది. ఇప్పుడు నాటిన వేప మొక్క మరియు మర్రి చెట్టు ముందు తరాలకు మహా వృక్షాలు కావాలని ప్రజలకు పక్షులకు జంతువులకు మంచి వాతావరణం అందించాలని భగవంతుని వేడుకొని నూతన సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడద సంజీవరెడ్డి ముస్కు రవి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన..

**- సర్పంచ్ దిడ్డి మోహన్ రావు**

అంగన్వాడి వ్యవస్థ పనితీరు గర్భిణీ స్త్రీలు పిల్లలకు అందుతున్న పాలు గుడ్లు మరియు అనేక రకాల ఆహార పదార్థాలు పిల్లలకు చదువు పై అవగాహన కోసం సర్పంచ్ దిడ్డి మోహన్ రావు మంగళవారం అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో ఆహార పదార్థాలు గుడ్లు నిలువ మరియు పరిసరాల శుభ్రత అంగన్వాడి సిబ్బంది విధి నిర్వహణ విధానం తదితర అంశాలను సర్పంచ్ దిడ్డి మోహన్ రావు సమగ్రంగా పరిశీలించారు



# జాతరలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి సేవలందించాలి

**- నిర్లక్ష్యం చేస్తే అధికారులపై కఠిన చర్యలు**
**- వేగవంతంగా పూర్తి చేయండి**
**- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**- ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**
**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను హెచ్చరించారు**

నమస్తే ఇందూర్/ఆత్మకూరు

సమ్మక్క జన్మస్థానం రెండవ మేడారం గా పేరుగాంచిన అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హెచ్చరించారు. మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ స్నేహ శబరి పర్యటించి పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. గత జాతర్ల కంటే ఎక్కువ సంఖ్యలో మరుగుదొడ్లు స్థానాల ఘట్టాలు, మంచినీటి సౌకర్యాలు, భక్తులు విడిది చేసేందుకు కావలసిన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పనులు చేయడం పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం ఎండోమెంట్ ఈవో నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో అన్ని శాఖల అధికారుల నుండి చేసిన అభివృద్ధి పనుల వివరాలను తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 24 గంటలు అన్ని శాఖల అధికారులు జాతర పూర్తయ్యే వరకు ఇక్కడే ఉండి జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లక్షలాదిమంది వచ్చే భక్తులకు అడుగడుగున సకల సౌకర్యాలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ బందోబస్తు





నిర్వహించాలన్నారు. వరంగల్ నుండి జాతర వరకు మహిళలకు ఫ్రీ బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే భక్తుల అందరికీ వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి నేరుగా జాతర వరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించాలని ఎమ్మెల్యే పోలీసులకు సూచించారు. ఈనెల 25న మళ్లీ నేను వస్తా జాతర మూడు రోజులు ఇక్కడే ఉండి భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తానని ఎమ్మెల్యే అన్నారు. నేను వచ్చే లోపు అన్ని పనులు పూర్తి కావాలని ఎవరు నిర్లక్ష్యం చేసిన సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు 24 గంటలు భక్తులకు అందుబాటులో ఉండి వారికి కావలసిన సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలిగితే అధికారులదే బాధ్యత వహించాలని కలెక్టర్ హెచ్చరించారు. జాతర పనులు పర్యవేక్షించేందుకు మళ్లీ వస్తానని రెండు రోజుల లోపే అన్ని పనులు పూర్తి కావాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈగలు ఇప్పుడే వస్తున్నాయి వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు నిత్యం బ్లీచింగ్ పౌడర్ క్లోరినేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండోమెంట్ అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు సంతోషంగా దర్శనం చేసుకునే విధంగా చూడాలన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు కావలసిన ఏర్పాటు చేయవలసిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు - 2026

**- రాహ్-వీర్ భయం లేకుండా ప్రాణాన్ని కాపాడండి ఆర్టీఓ ఎం. పద్మావతి**



నమస్తే ఇందూర్ న్యూస్ నందిగామ

రాహ్-వీర్ భయం లేకుండా ప్రాణాన్ని కాపాడండి ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న ఎవరైనా బాధితులని రక్షించి ఆసుపత్రికి చేర్చినట్లయితే రహవీర్ పథకం కింద 25000 పారితోషకం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు -- 2026 రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయడం మన అందరి బాధ్యత జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా నందిగామ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ మరియు పూజిత హాస్పిటల్ నందు ప్రభుత్వం అమలు చేస్తున్న రాహ్--వీర్ (గుడ్ సమారిటన్) చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించమని ఆర్?టీఓ ఎం. పద్మావతి తెలిపారు ఈ సందర్భంగా ఆర్టీఓ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే వచ్చే మొదటి గంట (గోల్డెన్ హౌర్) అత్యంత కీలకమైందని ఈ సమయంలో సరైన సహాయం అందిస్తే ప్రమాద తీవ్రతను మరియు మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న ఎవరైనా బాధితులను రక్షించి ఆసుపత్రికి చేర్చినట్లయితే వారిని గుడ్ సమారిటన్ (రాహ్--వీర్) గా గుర్తించి సహాయం చేసిన వ్యక్తికి రూ. 25,000/- నగదు పారితోషికాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయబడుతుందని తెలిపారు అనంతరం మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం. పూర్ణిమ మాట్లాడుతూ మోటార్ వాహన చట్టం సెక్షన్ 134ఎ ప్రకారం రోడ్డు ప్రమాద సమాచారాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు లేదా అత్యవసర సేవలకు తెలియజేసిన సందర్భంలో గానీ క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్చిన సమయంలో గానీ గుడ్ సమారిటన్ వ్యక్తి పేరు లేదా వ్యక్తిగత వివరాలు ఇవ్వమని పోలీసులు లేదా ఆసుపత్రి సిబ్బంది బలవంతం చేయరాదని అలాగే అతను అక్కడి నుంచి వెంటనే వెళ్లిపోవడంపై ఎలాంటి అభ్యంతరం పెట్టరాదని స్పష్టం చేశారు ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్?టీఓ ఎం. పద్మావతి మోటార్ వాహన తనిఖీ అధికారి ఎం. పూర్ణిమ డాక్టర్ ఎం.శ్రీనివాస రావు డాక్టర్ దివ్య వాణి పూజిత హాస్పిటల్ వి. నాగేశ్వర రావు ఛైర్మన్ కే వి ఎస్ సత్యనారాయణ సూపరింటెండెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# సమాజంలో గొల్లకురుమలకు ఆర్థికాభివృద్ధి రాజకీయంగా విద్యతోనే సాధ్యం

**- డాక్టర్ కావటి విజయ్‌టఎండి జనరల్ ఫిజీషియన్**

మేకార్తి దినపత్రిక

గొల్లకురుమలు ఆర్థిక, రాజకీయగా ఎదగాలి అంటే విద్యతోటె సాధ్యమవుతుందని డాక్టర్ కావటి విజయ్ టఎండి జనరల్ ఫిజిషన్ఊ అన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని గ్రీన్ రిసార్ట్ లో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) వరంగల్ జిల్లా క్యాలెండర్ ను గొల్లకురుమలతో కలిసి వారు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డాక్టర్ కావటి విజయ్ మాట్లాడుతూ గొల్లకురుమలు ఉన్నత విద్యను అభ్యసించడంలో వెనకడుగు వేస్తున్నారని, విద్య తోటే సమాజంలో అన్ని విధాల గౌరవాలు ఏర్పడతాయని ఆయన అన్నారు, వృత్తి తో పాటు, పిల్లలను ఉన్నత చదువు చదివించాలని గొల్ల కురుమలకు సూచించారు. ఆరోగ్యకరమైన సమస్యలు ఉంటే తమ వద్దకు వస్తే సాధ్యమైనంత వరకు సహకరిస్తానని ఆయన అన్నారు. జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమలు రాజకీయంగా ఎదగడం కోసం ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గొల్లకురుమలు ఐక్యమై తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన అన్నారు.హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆయన గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చవ్వ బిక్షపతి,జిల్లా కమిటీ సభ్యులు రాజులపాటి సూరయ్య,జక్క రవి,బోళ్ల భూపాల్, దాడి రాజు,కోరే యాదగిరి, సర్పంచులు తొర్రి పద్మ, మైల కుమారస్వామి,కూకట్ల రవి, ఆంబోతు అశోక్, భూస నరసయ్య, ఉప సర్పంచ్లు గాదం రాజ్ కుమార్,బండి హరీష్,కత్తుల సదానందం మరియు వార్డు సభ్యులు సంఘం నాయకులు బుడుగుండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# వనదేవతల జాతర వేళ.. కొండగట్టుకు పోటెత్తిన భక్తులు



మేకార్తి దినపత్రిక

మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. రానున్న సమ్మక్క-సారలమ్మ జాతరను పురస్కరించుకుని భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కేవలం తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుండి కూడా భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.సమ్మక్క-సారలమ్మ జాతర ప్రభావం మేడారం జాతర సమీపిస్తుండటంతో, భక్తులు తమ ఆచారం ప్రకారం ముందుగా కొండగట్టు అంజన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. మంగళవారం కావడంతో భక్తుల రద్దీ ఊహించని విధంగా పెరిగింది. ధర్మ దర్శనానికి సుమారు 5 నుండి 6 గంటల సమయం పడుతుండటంతో క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ?అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఘాట్ రోడ్డుపై వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది ప్రత్యేక నిఘా ఉంచారు. పార్కింగ్ స్థలాల వద్ద వాహనాలను క్రమబద్ధీకరిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.?పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ పరిసరాల్లో పారిశుధ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆలయ ఈవో తెలిపారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు - అంగన్వాడి, పాఠశాల టాయిలెట్లు తప్పనిసరిగా వాడుకలోకి తీసుకురావాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

మేకార్తి దినపత్రిక

రాబోయే వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. అంగన్వాడి భవనాలు, పాఠశాల భవనాల్లో ఇప్పటికే నిర్మించిన టాయిలెట్లను వెంటనే వాడుకలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్?లో భాగంగా గ్రామాల వారీగా సర్వే నిర్వహించి పంప్ సెట్లు, పనిచేస్తున్న



బోర్‌వెల్‌ల పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. మైనర్ రిపేర్ల కోసం చెక్?లిస్ట్ తయారు చేసి గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. నారాయణఖేడ్ ప్రాంతంలో ముందస్తు సర్వే నిర్వహించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని తెలిపారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ బోర్లు, ఇతర నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్?స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు ఉత్పన్నం కాకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మంజూరులు వేగంగా అందించాలని, ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలలు, అంగన్వాడి భవనాలకు సంబంధించిన టాయిలెట్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, మైనర్ రిపేర్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన టాయిలెట్లను 100 శాతం వాడుకలోకి తీసుకురావాలని, అందుకు అవసరమైన నీటి సరఫరా తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద చెల్లించాల్సిన కూలీ డబ్బులను వెంటనే అందించాలని అన్నారు .అలాగే మహిళా సంఘాల భవనాలకు సంబంధించిన పూర్తి వివరాలను వచ్చే శుక్రవారం లోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, ఎంపీడీవోలు కలిసి గ్రామాలలో జాయింట్ పరిశీలనలు నిర్వహించి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని, పాఠశాలల్లో వాడుకలో లేని టాయిలెట్ల వివరాలు, స్కావెంజర్ హాజరు వివరాలు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జడ్పీ సీఈఓ మరియు జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, పీడీ డీఆర్డీఓ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మండల పరిషత్ అధికారులు, హౌసింగ్ ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా పర్యటన

మేకార్తి దినపత్రిక

సంగారెడ్డి నియోజక వర్గ పరిధిలోని 254 మంది కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లబ్దిదారులకు పట్టణ కేంద్రం లో ౹ూ= గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారితో కలసి 2 కోట్ల 54 లక్షల 29 వేల 464 రూపాయల చెక్కులను పంపిణి చేశారు . అనంతరం , సంగారెడ్డి మున్సిపాలిటీకి మౌలిక వసతుల బలోపేతంకోసం మున్సిపల్ కార్యాలయం లో 31 కోట్ల 70 లక్షల రూపాయలతో వివిధ పనుల శంకుస్థాపన .రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా రూ.31.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా హెచచవతీతీచండీ నిధులతో రూ.8 కోట్ల వ్యయంతో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులకు, సీడీఎంఏ నిధులతో రాజీవ్ పార్క్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ పథకం కింద రూ.18.70 కోట్లతో రోడ్లు, మురుగు కాలువలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు చేపట్టనున్నారు.




హెచచవతీతీచండీఏ నిధులతో రూ.2 కోట్ల వ్యయంతో రాజంపేట నుంచి హాస్టల్ గడ్డ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, ఫిల్టర్ బెడ్ మరమ్మత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా మౌలిక సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నదని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, చెత్త నిర్వహణ వంటి సౌకర్యాలు బలోపేతం అయితే పట్టణాలు మరింత శుభ్రంగా, సురక్షితంగా మారుతాయని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీని అభివృద్ధి పరంగా ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్?పర్సన్ శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అడిషనల్ కలెక్టర్ పాండు, రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో ఏర్పాటు చేసిన స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు.

- ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు.
- పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం.

మేకార్తి దినపత్రిక

ఈ లక్ష్యంలో భాగంగా, ఈరోజు నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్ ప్రారంభించుకున్నాం. ప్రముఖ బయోటెక్నాలజీ సంస్థ, అమెరికాకు చెందిన తులసి థెరప్యుటిక్స్ సహకారంతో ఈ ల్యాబ్?ను ఏర్పాటు చేసుకున్నాం.సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలంటే... ఒక పెద్ద



వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో, మన శరీరానికి ఈ స్టెమ్ సెల్స్ అంతే ముఖ్యం. విత్తనం నుంచి మహా వృక్షం తయారు అయినట్టే, స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చు.మన శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు లేదా జబ్బు చేసినప్పుడు, ఆ భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి ఈ కణాలకు ఉంటుంది. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్‌కు ఉంది.ముఖ్యంగా క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ చికిత్స సంజీవని లాంటిది.ఆయా వ్యాధుల వల్ల శరీరంలో దెబ్బతిన్న కణజాలాన్ని మళ్ళీ కొత్తగా సృష్టించేందుకు ఈ చికిత్స ఉపయోగపడుతుంది.ప్రస్తుతం స్టెమ్ సెల్ చికిత్స కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్?లోనే అందుబాటులో ఉంది. అది కూడా లక్షల రూపాయల ఖర్చుతో కూడుకుని ఉంటుంది. సామాన్య ప్రజలకు కూడా అత్యాదునిక వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో నిమ్స్?లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నాం.ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో ప్రధానంగా స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయి. తులసి థెరప్యుటిక్స్ వారు, మన నిమ్స్ డాక్టర్లు పరిశోధనలు చేస్తారు.ఈ పరిశోధనల ఫలితంగా, భవిష్యత్తులో నిమ్స్?లోనే పేద పేషెంట్లకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలుగుతాం. త్వరలోనే ఈ ల్యాబ్ రీసెర్చ్ ఫలాలు ప్రజలకు అందుతాయని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

# ఆరోగ్య సమాజ నిర్మాణానికి అల్వార్ దాస్ చేసిన సేవలు చిరస్మరణీయం

మేకార్తి దినపత్రిక



వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు, ఆరోగ్య ఉద్యమానికి పునాదులు వేసిన వాకర్ అల్వార్ దాస్ 23వ వర్ధంతి కార్యక్రమం సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ ప్రతాపరుద్ర కాలనీలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు జంగ గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, నిత్య వాకింగ్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే ఆలోచనను సమాజంలో విస్తృతంగా వ్యాప్తి చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు అల్వార్ దాస్ అని కొనియాడారు. 1986లో విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని వాకర్స్ ఉద్యమానికి శ్రీకారం చుట్టి, దేశ విదేశాల్లో వేలాది వాకర్స్ క్లబ్బుల ఏర్పాటుకు దారితీసిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి అనన్యసాధారణమని పేర్కొన్నారు. అల్వార్ దాస్ చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలందరూ నిత్య వ్యాయామాన్ని జీవనశైలిగా మార్చుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పులివెంట్ల ఆనంత్ కుమార్, కోశాధికారి రమేష్, సత్యనారాయణ, రాంబాబు, జయప్రసాద్, రాపర్తి లక్ష్మయ్య, సురేందర్, శేఖర్ గౌడ్ తో పాటు పలువురు వాకర్స్ పాల్గొని నివాళు లర్పించారు.

# మృత్యువు కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

మేకార్తి దినపత్రిక

వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి,నార్లవాయి,నల్లబెల్లి గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బిఆరచవతీతీచస్ కార్యకర్తలు పరికి నవీన్,ఎండి రఫీ,ఎండి ఫాతిమ, మేరుగు మల్లికాంబ కుటుంబాలను



పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు,అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా మొండ్రాయి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న షాహిన్ ఆయుబ్, పరికి నవీన్ లను మాజీ ఎమ్మెల్యే పరమర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆరచవతీతీచస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వసతులు లేకుండా ఎకట్సైజ్ భవన నిర్మాణం

- సేవలను పునరుద్ధరించాలని ప్రభుత్వ ఆదేశాలు

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట లో ఎకట్సైజ్ శాఖ నూతన భవనంలో కనీస సౌకర్యాలు లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న భవనంలోకి రికార్డులను తరలించి సేవలను పునరుద్ధరించాలని ప్రభుత్వ



ఆదేశాలు జారీ చేయడంతో సీఐ కృష్ణయ్య తన సొంత నిధులు మరియు దాతల సహకారంతో అసౌకర్యల మధ్యన కొనసాగుతున్న భవనాన్ని పూర్తి చేసేందుకు చర్యలకు ఉపక్రమిస్తున్నారు. పై అధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని సిబ్బంది కోరుతున్నారు.

# రూ.9007 గరిష్ఠ ధర పలుకుతున్నా వేరుశనగ

- అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చట్టైర్మన్ అంతటి రజిత మల్లేష్

మేకార్తి దినపత్రిక





నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ లో వేరుశనగ మంగళవారం గరిష్టంగా రూ.9007 మరియు కనిష్ఠంగా రూ.8319 ధర పలికింది. అలాగే మినుములు గరిష్టంగా రూ.8309 మరియు కనిష్ఠంగా రూ.8086, కందులు గరిష్టంగా రూ.6800 మరియు కనిష్ఠంగా 6747 అదేవిధంగా మొక్కలు రూ.1641 ధరతో రైతులు తమ పంటలను విక్రయించారు అని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చట్టైర్మన్ అంతటి రజిత మల్లేష్ తెలిపారు. ఈ రోజు మార్కెట్ లోకి వేరుశనగలు 75.75 క్వింటాళ్లు మరియు మినుములు 37.50 క్వింటాళ్లు, కందులు 10 క్వింటాళ్లు అదేవిధంగా మొక్కలు 30 క్వింటాళ్లు వచ్చాయని వ్యవసాయ మార్కెట్ యార్డు సిబ్బంది తెలిపారు.

# సహాయ పరికరాల కోసం ఉచిత ధరఖాస్తు చేసుకోండి

- చైతన్య వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి తిరుపతమ్మ

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులకు, వయో వృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది అని మహిళా శిశు సంక్షేమ దివ్యాంగుల శాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి పాలమూర్ జిల్లా వ్యాప్తంగా ఉన్నవారు ఈ నెల 30వ తేదీ లోపు


https://tgobmms.cgg.gov.in ... 30.01.2026 ... Online Beneficiary Management & Monitoring System (OBMMS)

https://tgobmms.cgg.gov.in ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చైతన్య వికలాంగుల హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ర తిరుపతమ్మ తెలిపారు. ఈ ధరఖాస్తు చేసుకున్న వారికి బ్యాటరీ వీల్ ఛైర్స్, ట్రై సైకిల్స్, లాప్టాప్స్ మరియు టాబ్స్ ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌కు చెక్

- మడికొండలో 'అరైవ్ అండ్ అలైవ్' అవగాహన కార్యక్రమం



మేకార్తి దినపత్రిక

రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో చేపట్టిన అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మడికొండ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 5వ రోజు భాగంగా ఎస్‌హెచ్‌వో, ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మడికొండ పీఎస్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనలు అధికంగా నమోదవుతున్న ప్రాంతంగా గుర్తించబడిన తాల్లా పద్మావతి కాలేజ్ సర్కిల్ వద్ద ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, కాలేజ్ విద్యార్థులకు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఎక్కువని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని పోలీసులు సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను తమ వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని, సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మార్పు తీసుకురావడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరమని పోలీసులు స్పష్టం చేశారు.

## 'జన నాయగన్ ' విడుదల మరింత ఆలస్యం..
## తీర్పు రిజర్వ్ చేసిన మద్రాసు హైకోర్టు



విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్ ' విడుదల మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మూవీ విడుదల, సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో మంగళవారం మద్రాసు హైకోర్టులో వాదనలు జరిగాయి. దాదాపు మూడు గంటలకు పైగా సుదీర్ఘ వాదనలు జరగ్గా, చీఫ్ జస్టిస్ మహీంద్ర మోహన్ శ్రీవాత్సవ, జస్టిస్ జి అరుళ్ మురుగన్ నేతృత్వంలో డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. గతంలో 'జన నాయగన్ 'కు ఊరటనిస్తూ యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. వాటిని సవాల్ చేస్తూ సీబీఎఫ్ సీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్) డివిజన్ బెంచ్ కు వెళ్లింది. మంగళవారం సీబీఎఫ్ సీ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఏఆర్ ఎల్ సుందరేశన్ తన వాదనలు వినిపించారు. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి బోర్డుకు సమయం ఇవ్వలేదని, అలాగే, సినిమాను మరోసారి సమీక్షించేందుకు రివిజన్ కమిటీకి పంపాలని ఇచ్చిన సమాచారాన్ని నిర్మాతలు సవాల్ చేయలేదన్నారు. దీనిపై సీనియర్ న్యాయవాది సతీశ్ పరాశరన్ వాదనలు వినిపిస్తూ, యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న తర్వాత బోర్డులోని ఒక సభ్యుడి అభిప్రాయం మేరకు సీబీఎఫ్ సీ తన నిర్ణయాన్ని మార్చుకుందన్నారు. మెజార్టీ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి పోయి, మైనార్టీ నిర్ణయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. సీబీఎఫ్ సీ అభ్యంతరాల మేరకు నిర్మాతలు సినిమాలోని సన్నివేశాలను తొలగించారన్నారు. అయితే, డిలీట్ చేసిన సన్నివేశాలను మళ్లీ జోడించి, ఆ తర్వాత వాటినే మళ్లీ తొలగించాలని వాళ్లు కోరుకుంటున్నారని, ఇది వివాదం కాదని, సర్టిఫికెట్ ఇవ్వకుండా సినిమాను అటూ ఇటూ తిప్పే కార్యక్రమమని పరాశరన్ కోర్టుకు తెలిపారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన సుదీర్ఘ వాదనల అనంతరం మద్రాసు హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## అక్షయ్ కుమార్ కారుకు ప్రమాదం..
## త్రుటిలో బయటపడిన హీరో

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ కారు ప్రమాదానికి గురైంది. ముంబయిలోని జుహూ ప్రాంతంలో వేగంగా వచ్చిన ఒక కారు ఆటోని ఢీకొట్టింది. ఆ ఆటో అదుపుతప్పి అక్షయ్ (ూఎంష్ఖుఎ ఖబఖ్రుతీ) కాన్వాయ్ పైకి దూసుకొచ్చింది. దీంతో అక్షయ్ ప్రయాణిస్తున్న వాహనం, ఆయన సెక్యూరిటీ కాన్వాయ్ లోని కారు పరస్పరం ఢీకొన్నాయి. ప్రమాద తీవ్రతకు నటుడి ఎస్కార్ట్ కారు బోల్తా కొట్టింది. అక్షయ్?, ఆయన భార్య ట్వింకిల్ ఖన్నా ఇద్దరూ విదేశీ పర్యటనను ముగించుకొని ఎయిర్ పోర్టు నుంచి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో నటుడి దంపతులతో పాటు ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు.



ప్రస్తుతం ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ప్రమాదం నుంచి అక్షయ్?, ట్వింకిల్ క్షేమంగా బయటపడటంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఆటో పూర్తిగా దెబ్బతిన్నట్లు సమాచారం. ఆటో డ్రైవర్ కు గాయాలు కావడంతో అతడిని సమీప ఆసుపత్రికి తరలించారు. అక్షయ్ కుమార్?, ట్వింకిల్ తమ 25వ పెళ్లి రోజును విదేశాల్లో సెలబ్రేట్ చేసుకున్నారు. తమ పెళ్లినాటి రోజులను గుర్తుచేసుకుంటూ జనవరి 18న ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. ఒకరికి ఒకరం తోడుంటూ ఎప్పుడూ కలల సాధన కోసం ప్రోత్సహించుకుంటూ ప్రేమగా ముందుకుసాగుతున్నామని రాసుకొచ్చారు. ఈ ప్రయాణానికి 25 ఏళ్లు.. అంటూ సరదా వీడియో పంచుకున్నారు.

## రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి..
## అదే శాశ్వతం: చిరు ఎమోషనల్ పోస్ట్




బాక్సాఫీస్ వద్ద 'మన శంకరవరప్రసాద్ గారు' భారీ విజయాన్ని అందుకున్న సందర్భంగా చిత్ర కథానాయకుడు చిరంజీవి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు ప్రేక్షకులు, అభిమానులకు కృతజ్ఞతలు చెబుతూ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. దశాబ్దాలుగా తన వెంట నిలబడిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు."మన శంకరవరప్రసాద్ గారు' చిత్రానికి ప్రేక్షక దేవుళ్లు చూపిస్తున్న ఆదరణ, అపూర్వమైన విజయాన్ని చూస్తుంటే నా మనసు కృతజ్ఞత భావనతో నిండిపోతోంది. నేను ఎప్పుడూ చెప్పేది నమ్మేది ఒక్కటే. నా జీవితం మీ ప్రేమాభిమానాలతో ముడిపడింది. మీరు లేనిదే నేను లేను. ఈ రోజు మళ్లీ అదే నిజమని మీరు నిరూపించారు. ఈ విజయం పూర్తిగా నా ప్రియమైన తెలుగు ప్రేక్షకులది, నా ప్రాణసమానమైన అభిమానులది, నా డిస్ట్రిబ్యూటర్లది, సినిమాకు ప్రాణం పెట్టి పనిచేసిన ప్రతీ ఒక్కరిది. ముఖ్యంగా దశాబ్దాలుగా నా వెంట నిలబడి ఉన్నవారందరిది"

### చిరంజీవి రికార్డుల వెనుక చరణ్?, సుస్మిత..


"వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం. ఈ బ్లాక్ బస్టర్ విజయం వెనుక ఎంతో కృషి చేసిన మా దర్శకుడు హిట్ మెషీన్ అనిల్ రావిపూడికి, నిర్మాతలు సాహు, సుస్మితలకు, అలాగే మొత్తం టీమ్ అందరికీ, నాపై మీరందరూ చూపిన అచంచలమైన నమ్మకానికి ధన్యవాదాలు. ఈ సంబరాన్ని అలాగే కొనసాగిద్దాం. మీ అందరికీ ప్రేమతో... లవ్ యూ ఆల్. మీ చిరంజీవి" అని పేర్కొన్నారు.

సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మన శంకర వరప్రసాద్?గారు' రికార్డులు సృష్టిస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటించిన ఈ మూవీ అత్యంత వేగంగా రూ.300 కోట్ల క్లబ్ లో చేరిన ప్రాంతీయ చిత్రంగా నిలిచింది.



## సినీ నటుడు అల్లరి నరేశ్ ఇంట విషాదం

సినీ నటుడు అల్లరి నరేశ్ ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆయన తాత ఈవీవీ సత్యనారాయణ తండ్రి ఈవీవీ వెంకట్రావు (90) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న వెంకట్రావు మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. నిడదవోలు మండలం కోరుమామిడిలో ఈరోజు సాయంత్రం 4 గంటలకు ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన సతీమణి వెంకటరత్నం 2019లో మరణించారు. వెంకట్రావుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు ఈవీవీ సత్యనారాయణ 2011 జనవరి 21న మృతి చెందిన విషయం తెలిసిందే.



## వెంకీ దృశ్యం 3.. అక్టోబరు లక్ష్యంగా

కథానాయకుడు వెంకటేశ్ ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'మన శంకరవర ప్రసాద్?గారు' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పంచుతున్న సంగతి తెలిసిందే. ఇక ఆయన సోలో హీరోగా చేస్తున్న సినిమా 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47' శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈ వేసవిలోనే థియేటర్లలో సందడి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కానీ, దీని తర్వాత వెంకీ చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా వెల్లడించలేదు. అయితే ఇప్పుడీ అంశంపై నిర్మాత సురేశ్ బాబు నుంచి స్పష్టత వచ్చింది. త్రివిక్రమ్ సినిమా పూర్తయిన వెంటనే వెంకటేశ్ 'దృశ్యం 3' కోసం రంగంలోకి దిగనున్నట్లు వెల్లడించారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాని హిందీ 'దృశ్యం 3'తో పాటుగా అక్టోబరులో విడుదల చేసే అవకాశముందన్నారు. ఇక ఇప్పటికే 'దృశ్యం 3' మలయాళ వెర్షన్ చిత్రీకరణ పూర్తి చేసుకోగా.. అది ఏప్రిల్ లో విడుదల కానుంది.

## రూమర్స్ కు చెక్ పెట్టిన 'సౌత్ క్వీన్స్'..





– సముద్ర తీరాన చిల్ అవుతున్న నయన్, త్రిష!

దక్షిణాది సినీ ఇండస్ట్రీలో గత రెండు దశాబ్దాలుగా అగ్రతారలుగా వెలుగుతున్న ముద్దుగుమ్మలు నయనతార, త్రిష కృష్ణన్. ఒకే సమయంలో కెరీర్ ప్రారంభించి.. పోటాపోటీగా సినిమాలు చేస్తూ సౌత్ క్వీన్స్ గా గుర్తింపును సొంతం చేసుకున్నారు. వీరిద్దరూ బద్ధ శత్రువులని, పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుందని గతంలో ఎన్నో రూమర్స్ వచ్చాయి. అయితే వాటన్నింటికీ చెక్ పెడుతూ.. ఈ సుందరరాంగులు దుబాయ్ వీధుల్లో సందడి చేశారు. వీరిద్దరి కలయిక ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది..

లేటెస్ట్ గా త్రిష, నయనతార దుబాయ్ లో కలిసి విహరించిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫోటోలు చూసిన ఫ్యాన్స్ షాక్ తో పాటు ఆనందానికి గురవుతున్నారు. ఒక విలాసవంతమైన యాచ్ పై, సూర్యాస్తమయం వేళ ప్రశాంతమైన సముద్రపు అలల మధ్య ఈ ఇద్దరు ముద్దుగుమ్మలు చిల్ అవుతూ కనిపించారు. నయనతార, త్రిష సన్ గ్లాసెస్ పెట్టుకుని స్టైలిష్?గా కనిపించారు. వీరిద్దరి మధ్య ఉన్న స్నేహం చూస్తుంటే, ఒకప్పుడు వచ్చిన గొడవల వార్తలన్నీ పటాపంచలు అయ్యాయి. అవి కేవలం పుకార్లేనని స్పష్టమవుతోంది. ముఖ్యంగా 2000వ దశకం చివరలో వీరిద్దరి మధ్య తీవ్రమైన పోటీ ఉండేది. కానీ కాలక్రమేణా ఆ పోటీ ఆరోగ్యకరమైన స్నేహంగా మారిందని ఈ పిక్స్ నిరూపిస్తున్నాయి.

### వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీ

వరుస సినిమాలతో నయనతార ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ ఎంట్రీ 'జవాన్' తర్వాత ఆమె క్రేజ్ ను మరింత స్థాయికి తీసుకెళ్లింది. ప్రస్తుతం యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో వస్తున్న పీరియడ్ గ్యాంగ్?స్టర్ డ్రామా చిత్రం 'టాక్సిక్ ' లో నయన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రం 2026 మార్చి 19న ఉగాది కానుకగా విడుదల కానుంది. ఇటీవల చిరంజీవి సరసన నటించిన 'మన శంకర్ వరప్రసాద్ గారు'సక్సెస్ తో ఫుల్ జోష్ లో ఉంది. చాలా కాలం తర్వాత మలయాళంలో నివిన్ పాలీతో 'డియర్ స్టూడెంట్స్', మమ్ముట్టి, మోహన్ లాల్ తో 'పేట్రియాట్' వంటి భారీ చిత్రాల్లో నటిస్తోంది. అలాగే లెజెండరీ డైరెక్టర్ అడూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో మమ్ముట్టి సరసన మరో సినిమా చేయబోతోంది.

### త్రిష 'మెగా' రీ-ఎంట్రీ ..

త్రిష కూడా ఏమాత్రం తగ్గకుండా సెకండ్ ఇన్నింగ్స్ లో దూసుకుపోతోంది. మెగాస్టార్ చిరంజీవితో దాదాపు రెండు దశాబ్దాల తర్వాత త్రిష జతకడుతోంది. సోషియో ఫాంటసీ మూవీగా వస్తున్న 'విశ్వంభర' చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి . సూర్య సరసన 'కరుప్పు' అనే పీరియడ్ యాక్షన్ మూవీలో నటిస్తోంది. ఇవే కాకుండా మలయాళంలో మోహన్ లాల్ తో 'రామ్' చిత్రంలోనూ భాగమైంది. సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల మధ్య స్నేహం ఉండదు అనే మాటను నయన్-త్రిష పటాపంచలు చేశారు. ఇద్దరూ తమ వ్యక్తిగత జీవితాల్లో, కెరీర్ లో ఉన్నత స్థానంలో ఉంటూనే ఒకరికొకరు తోడుగా నిలవడం చూస్తుంటే నిజంగా ముచ్చటేస్తోందంటున్నారు అభిమానులు.. నంబర్ వన్ స్థానం కోసం పాకులాడకుండా, 'స్టార్ డమ్'ను ఎంజాయ్ చేస్తున్నారని ప్రశంసిస్తున్నారు.



## రూ.400కోట్లకు పైగా బడ్జెట్ తో 'మా వందే'

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీవిత కథతో సీహెచ్ క్రాంతి కుమార్ తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రం 'మా వందే'. మలయాళ స్టార్ ఉన్ని ముకుందన్ టైటిల్ పాత్ర పోషిస్తున్నారు. ఎం.వీర్ రెడ్డి నిర్మిస్తున్నారు. రవీనా టాండన్, జగపతిబాబు, శరత్ కుమార్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా ఈ నెల 22నుంచి కశ్మీర్ లో రెండో షెడ్యూల్?ని ప్రారంభించుకోనుంది. "ఈ సినిమాని దాదాపు రూ.400కోట్లకు పైగా బడ్జెట్ తో నిర్మిస్తున్నాం. దీన్ని ప్రపంచంలో తొలిసారిగా ఆరి అలెక్సా 265 జెంట్రీ, కుకీ లెన్స్ తో చిత్రీకరిస్తుండటం విశేషం. హాలీవుడ్ హిట్ సినిమా 'ఆక్వామాన్ 'లో హీరోగా నటించిన జేసన్ మోమోవాను ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర కోసం సంప్రదిస్తున్నాం" అని చిత్ర వర్గాలు తెలిపాయి.

## విజయం సాధించే అర్హతలున్న శుభకృత్?...



"మంచి డ్రామా, సస్పెన్స్, ట్రావెల్ అన్నీ మిళితమై ఉన్న చిత్రం 'శుభకృత్ నామ సంవత్సరం" అన్నారు నరేశ్ వీకే. ఇప్పుడాయన ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాని ఎస్ ఎస్ సజ్జన్ తెరకెక్కించారు. డీఆర్ విశ్వనాథ్ నాయక్ నిర్మించారు. ఇది త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్ లో ఈ చిత్ర గ్లింప్స్ ను విడుదల చేశారు. హీరో శ్రీవిష్ణు, దర్శకుడు రామ్ అబ్బరాజు అతిథులుగా విచ్చేశారు. నరేశ్ మాట్లాడుతూ.. "విజయం సాధించే అర్హతలన్నీ ఉన్న చిత్రమిది" అన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, నటి పవిత్ర లోకేశ్, నిర్మాతలు రాజేశ్ దండా, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## 180లో 40కిపైగా.. కృష్ణంరాజు గురించి ఆసక్తికర విషయాలివీ

తాము హీరోగా తెరకెక్కే చిత్రంలో మరో కథానాయకుడు కనిపించాలన్నా.. తాము ఇతర హీరోల సినిమాలో చిన్న పాత్ర పోషించాలన్నా చాలామంది నటులు భయపడుతుంటారు. 'అలా చేస్తే ఏమవుతుందో ఇలా నటిస్తే ఏం జరుగుతుందో ఎవరికి ప్రాధాన్యత ఉంటుంది?' అంటూ లెక్కలేసుకుంటుంటారు. కృష్ణంరాజు (ఖతీఱంష్ణఖుఎ ాుయబ) ఇందుకు పూర్తిభిన్నం. అందుకే ఆయన దాదాపు 180 సినిమాల్లో నటిస్తే వాటిల్లో 40కిపైగా ఇతర నటులతో కలిసి నటించినవే. ఓ స్టార్ హీరోగా ఇలా చేయటం సాహసమే. 'డ్యూయెట్లు పాడితేనే, ఫైట్లు చేస్తేనే, భారీ డైలాగులు చెబితేనే హీరో కాదు' అని ఫీలయ్యే నటుడాయన. అందుకే తన తరం వారితోనే కాకుండా ఈతరం తారలతోనూ 'తెర' పంచుకున్నారు. జనవరి 20న ఆయన జయంతి సందర్భంగా ఆ సినిమాలతోపాటు మరికొన్ని సంగతులు గుర్తుచేసుకుందాం..

తన నట వారసుడు ప్రభాస్ తో కలిసి 'బిల్లా', 'రెబల్ ', 'రాధేశ్యామ్ ' చిత్రాల్లో కృష్ణంరాజు సందడి చేశారు. కృష్ణతో కలిసి 'కురుక్షేత్రం', 'ఇంద్ర భవనం', 'అడవి సింహాలు' తదితర చిత్రాలు, ఏయన్నార్ తో కలిసి 'జై జవాన్ ', 'ఎస్.పి. భయంకర్ ' తదితర సినిమాలు, ఎన్టీఆర్ తో కలిసి 'మనుషుల్లో దేవుడు', 'వాడే వీడు' వంటి చిత్రాల్లో నటించారు. చిరంజీవి (మనవూరి పాండవులు, పులి– బెబ్బులి తదితర), మోహన్ బాబు (తిరుగుబాటు, సర్దార్ ధర్మన్న తదితర), బాలకృష్ణ (వంశోద్ధారకుడు, సుల్తాన్), వెంకటేశ్ (టూ టౌన్ రౌడీ), నాగార్జున (కిరాయి దాదా, నేటి సిద్ధార్థ) రాజశేఖర్ (గ్యాంగ్ మాస్టర్), జగపతిబాబు (సింహస్వప్నం, జైలర్ గారి అబ్బాయి) చిత్రాల్లోనూ ఆయన కీలక పాత్రలు పోషించారు. ఈతరం హీరోల సినిమాల్లోనూ (ఎవడే సుబ్రహ్మణ్యం, తకిట తకిట తదితర) ఆయన నటించి అలరించారు.



'చిలకా గోరింకా' చిత్రంతో 1966లో కృష్ణంరాజు తెరంగేట్రం చేశారు. అప్పటికే వంద సినిమాలు చేసిన నటి కృష్ణకుమారి ఆయన సరసన నటించడం విశేషం. తొలి ప్రయత్నం అనుకున్న ఫలితాన్ని ఇవ్వకపోవడంతో ఇండస్ట్రీని విడిచి వెళ్లిపోవాలని కృష్ణంరాజు అనుకున్నారట. అదే సమయంలో ఒక రోజు అనుకోకుండా.. దర్శక, నిర్మాత ఎల్వీ ప్రసాద్ ను కృష్ణంరాజు కలిశారు. ఆయన చెప్పిన మాటల వల్లే సినీ పరిశ్రమను విడిచి వెళ్లిపోదామనుకున్న కృష్ణంరాజు ఆ నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారు. 'కటకటాల రుద్రయ్య'తో పాటు అప్పట్లో పోషించిన కొన్ని పాత్రల వల్ల ఆయనకు రెబల్ స్టార్ బిరుదు వచ్చింది. కృష్ణంరాజుకు పుస్తక పఠనమంటే ఎంతో ఇష్టం. ఖాళీ దొరికితే చాలు ఏదో ఒక పుస్తకాన్ని చదివేవారు. వాటిల్లోని గొప్ప పాత్రలను 'తెర'పైకి తీసుకురావాలనుకునేవారు. అలాంటి వాటిని రూపొందించేందుకు నిర్మాత దొరకడం కష్టమని ఒకానొక సమయంలో భావించారు. అలా 'గోపీకృష్ణా మూవీస్ ' అనే సంస్థను నెలకొల్పి, నిర్మాతగా మారారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com